# యేసునామం వారలారా! మీరు పొందిన / మీరు ఇచ్చుచున్న బాప్తిస్మం వాక్యాను సారమేనా ?

త్రిత్వము తప్పు యేసునామమే కరెక్టు అంటూ త్రిత్వనామంలో బాప్తిస్మం పొందిన వారిని మరళా యేసునామంలో బాప్తిస్మమిస్తున్న "యేసునామం" డినామినేషను వారి మోసమును గ్రహించండి. వీళ్లు అందరికన్నా మోసగాళ్లు.

మన బైబిలు ఆదిమ హెబ్రీ బాష నుండి బాషాంతరము చేయబడినది. పరమ తండ్రి మాట్లాడిన బాష హెబ్రీ; ఆయన హెబ్రీయులు ఎలోహీంగా పిలవబడినాడు (నిర్గమ 3:18). సౌలును దమస్కురోడ్డులో పడగొట్టి తనతో ఆయన మాట్లాడిన బాష హెబ్రీ. హెబ్రీ బాషలోనే ఆయన తన నామమును సౌలునకు తెలియజేసాడు (అ॥కార్య 26:14,15).

యేసుక్రీస్తు అనునామము హెబ్రీ నామము కాదు. అది ఈసస్ క్రిస్టోస్ అనే గ్రీకు బాష నుండి బాషాంతరము చేయబడినది. ఈ సత్యము ఈ యేసునామ దుర్మార్గులకు తెలుసు. అందుకే **"యాషువా సమాజం" "సత్యసువార్త సమాజం"** అని పేర్లు తగిలించుకున్న వీరు యావె, యషువ, మెస్సీయ అంటూ అప్పుడప్పుడు ప్రసంగాలలోను, పాటలలోను ఉచ్చరిస్తూ ఉంటారు. **వీళ్ళది ఒక మతశాఖే గనుక వీళ్ళ దొంగ బోధను కప్పిపుచ్చుకోవడం కోసం పైకి యావె, యషువ, మెస్సీయ అంటూనే బాప్తిస్మాలు మాత్రం యేసు నామంలో ఇస్తుంటారు. గనుక వీళ్ళు యిచ్చే బాప్తిస్మములు చెల్లవు. త్రిత్వనామంలో మునిగినా, యేసు నామమున మునిగినా రెండు చెల్లని బాప్తిస్మములే.** ఒరిజినల్ బైబిలులో ఆయన నామం "యషువ మెస్సీయ" అని ఉంది. యషువ మెస్సీయ నామంలో బాప్తిస్మం పొందినట్లుగా వ్రాయబడింది.

*పేతురు - మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు **యషువ మెస్సీయ** నామమున బాప్తీస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు. అ॥కార్య 2:38 ( ఒరిజినల్ బైబిల్ )*

- ఈ నామముననే మనము రక్షణ పొందవలెను గాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము అనెను. అ॥కార్య 4:12 ( **ఆ నామమే హెబ్రీ బాషలో యషువ మెస్సీయ** )

- యషువ మెస్సీయ నామమందు వారు బాప్తీస్మము పొందవలెనని ఆజ్ఞాపించెను., అ॥కార్య 10:48

**పొందిన వారి ఋజువులు.....**

1. యోహాను బాప్తీస్మము లిచ్చెడివాడు..................................యోహాను 1:26
2. యషువ ఆయన శిష్యులు బాప్తీస్మములిచ్చారు........ యోహాను 3:22, 4:1,2,3,
3. 3,000 మంది పొందారు.................................... అ॥కార్య 2:38,41,
4. పురుషులు / స్త్రీలు పొందారు......................................అ॥కార్య 8:12.
5. సీమోను పొందాడు...............................................అ॥కార్య 8:13,

6. సమరయులు పొందారు...................................... అ॥కార్య 8:14-16
7. నపుంసకుడు పొందాడు.....................................అ॥కార్య 8:38, 39;
8. కొర్నేలి ఇంటివారంతా పొందారు............................అ॥కార్య 10:47,48,
9. లూదియ ఆమె ఇంటివారు పొందారు.......................అ॥కార్య 16:14,15.
10. చెరసాల నాయకుడు అతని ఇంటివారు పొందారు........అ॥ కార్య 16:30-33
11. అనేకులైన కొరింధీయులు పొందారు...........................అ॥కార్య 18:8,
12. అపొల్లో పొందాడు....................................అ॥కార్య 18:24,26,28,
13. యోహాను శిష్యులు పొందారు.................................అ॥కార్య 19:5,
14. సౌలు పొందాడు.........................................అ॥కార్య 22:16, 9:1
15. రోమీయులు పొందారు..............................................రోమా 6:3,
16. క్రిస్పు, గాయి పొందారు.......................................1 కొరింథీ 1:15.
17. స్తెఫను ఇంటివారు పొందారు...............................1 కొరింథీ 1:16.
18. గలతీయులు పొందారు.............................................గలతీ 3:27.

**ఈ యేసునామ మోసగాళ్ళు అపోస్తలుల బోధంటూ ప్రజల్ని మోసగిస్తున్నారు. "బబులోను విడిచి రండి" అంటూ వీళ్లే "మహా బబులోను"లో ఉన్న సంగతి ప్రజలకు మరుగు చేస్తున్నారు.** బ్రన్‌హామ్‌ని ఏడవ సంఘకాల దూతగా ప్రకటిస్తూ బ్రన్‌హామ్ నామంలో కూడా బాప్తిస్మాలు ఇస్తున్నారు. బ్రన్‌హామ్ నుండి వచ్చిన పాలాసీర్ లారీ "లహరీ నామంలో" బాప్తిస్మములిచ్చి కొన్నివేల మందిని నాశనాన్ని నడిపించాడు. గనుక ఇట్టి మోసగాళ్ళ బారి నుండి తప్పింపబడి సత్యమును వెంబడించండి. రోమన్ కేథోలిక్ విగ్రహారాధికులు ప్రవేశపెట్టిన ఆదివారం ఆరాధనను చేస్తూ, దినాలతో సంబంధంలేదని అన్ని దినాలు సమానమేనని సాతాను బోధ చేస్తున్నారు. యావె యొక్క నియామక కాలములను (యోబు 24:1) గుర్తెరుగక యున్నారు.

మెస్సీయా మరణదిన సాదృశ్యమైన పస్కాను అనగా రొట్టె - ద్రాక్షరసమును దాని నియమాక కాలమును బట్టి గాక వీళ్ల యిష్టం వచ్చిన రోజున చేస్తున్నారు. ఈ యేసునామ మోసగాళ్ళు వాక్యానికి వ్యతిరేకమైన బోధలు ఎన్నో చేస్తున్నారు. ప్రజలను అన్ని డినామినేషనుల వారి కన్నా నీచమైన రీతిలో అగ్నిగుండానికి నడిపిస్తున్నారు. వాళ్ళుదొంగలు, వీళ్ళు దొంగలు అంటూ ప్రసంగాలలో చెపుతూ ఈ యేసునామం వాళ్ళు మహాగజదొంగలై ప్రజల్ని మోసగిస్తున్నారు. కాదని వాక్యం ద్వారా ఋజువు చేయగలశక్తి యేసునామం ధరించిన వారెవరికి ఉన్నా మా ముఖాముఖిగా వాక్యం ద్వారా రావలసినదిగా ఈ కరపత్రము ద్వారా సవాల్ చేయుచున్నాము. **మా ఏరియాలో ఉన్న యేసునామ మోసగాళ్ళను రమ్మంటే ఇంతవరకు మా యెదుటికి వాక్యం ద్వారా రాలేకపోయారు. గనుక ప్రియసహోదర సహోదరీల్లారా! ఈ మోసకరమైన యేసునామ గుంపు విషయమై జాగ్రత్త పడండి.**

**హెచ్చరిక :** సత్యమును మీకు బయలు పర్చిన తరువాత మీరు దానిని అనుసరించకపోతే మీ పాపములకు క్షమాపణ ఉండదుగాని తీక్షణమైన ఆగ్నిగుండమునకు వెల్లవలసి ఉంటుందని ఈ వాక్యములు (యోహాను 15:21, హెబ్రీ 10:26,27 సంఖ్యా 15:30,31) ఋజువు చేయుచున్నవి.

వివరములకు సంప్రదించండి :

**A.O.T.L.E**

మలికిపురం - 533 253, ఫోన్ : 08862-227613 Cell:9908831613